క్లుప్తంగా

నిర్లక్ష్యం తగదు : మేయర్



వరంగల్ అర్బన్ : తాగునీటి పైపులైన్ల లీకేజీలపై నిర్లక్ష్యం తగదని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజినీర్లను హెచ్చరించారు. సోమవారం గ్రేటర్ పరిధిలోని ములుగు రోడ్ జంక్షన్ పెట్రోల్‌పంపు సమీపంలో పైప్‌లైన్ లీకేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లీకేజీలను వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్ విజయలక్ష్మీ, సురేందర్, నవ్య శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

న్యాయవాదికి నివాళి

వరంగల్ లీగల్ : నగరంలోని కాజీపేటకు చెందిన న్యాయవాది యూ. శ్రీనివాస్ సోమవారం ఉదయం గుండె నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాజీపేటకు చెందిన శ్రీనివాస్ (52) 1998లో న్యాయవాద వృత్తిలోకి వచ్చి సీనియర్ న్యాయవాది ప్రేమ్‌సాగర్, జంధ్యం సుధాకర్‌ల వద్ద పనిచేసి అనంతరం సొంతంగా ప్రాక్టీసు కొనసాగించారు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కోర్టు హాల్‌లో నిర్వహించిన సంతాప సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు కె.రాధాదేవి, కృష్ణమూర్తి, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్‌ల అధ్యక్షులు ఆనంద్‌మోహన్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు యాకస్వామి, శ్రీధర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన సంఘాల నాయకులు



వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల బడ్జెట్ సమావేశం సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, జేడీఎంలు శ్రీనివాస్, మల్లేష్‌లను సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి సన్మానించారు. సన్మానించిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ (టీఎస్‌జిఓ) అధ్యక్షుడు జె.భాస్కర్, కార్యదర్శి జి.రాజేందర్ తదితరులు ఉన్నారు.

తలంబ్రాలకు విశేష స్పందన

హన్మకొండ: భద్రాద్రి సీతారాముల కల్యాణోత్సవ తలంబ్రాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని ఆర్టీసీ కరీంనగర్ జోన్ డిప్యూటీ సీటీఎం కేశరాజు భానుకిరణ్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష మందికి పైగా తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. మొదటి విడతలో 50 వేల మంది భక్తులకు ఈ నెల 2న తలంబ్రాలు హోం డెలివరీ చేశామని తెలిపారు. భక్తుల కోరిక మేరకు ఈ నెల 10 వరకు వరకు పొడిగించి నట్లు తెలిపారు. భక్తులు రూ.116 చెల్లించి బుక్ చేసుకోవాలని కోరారు.

భూములను పరిరక్షించాలి



రామన్నపేట : భూకబ్జాదారుల నిఘా పడి అన్యాక్రాంతమవుతున్న కళాశాల భూములను పరిరక్షించాలని ఎల్‌బీ కళాశాల పూర్వ విద్యార్థులు సోమవారం కళాశాల అవరణలో అందోళన చేపట్టారు. గత 50 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన కళాశాల భూములపై భూకబ్జాదారులు ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మెయిన్ గేటు వద్ద అక్రమంగా బార్ కన్‌స్ట్రక్షన్ చేసి నడిపిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రహరీ కూలగొట్టి ప్రభుత్వం కట్టినటువంటి నాలాను కూడా కూల్చివేసి లోపలికి చొచ్చుకు వచ్చి మరీ అక్రమ కట్టడాలు కట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి భూకబ్జాదారుల నుంచి కళాశాల భూ ములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

బాధ్యతల స్వీకరణ



వరంగల్ రూరల్: జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారిగా పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అదించారు. జిల్లా దళిత అభివృద్ధి శాఖ జిల్లా అధికారిగా పదోన్నతిపై వరంగల్ జిల్లాకు బదిలీపై వచ్చారు.



శాయంపేటలో పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థినులు



మట్టెవాడ పాఠశాలలో బోర్డుపై రూం నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



మట్టెవాడ సెంటర్‌లో పరీక్ష రాయడానికి సిద్ధంగా విద్యార్థులు

ప్రశాంతంగా ప్రారంభమైన 'పది' పరీక్షలు

వరంగల్ సిటీ పరిధిలోని ఆయా సెంటర్లలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఎవరూ గైర్హాజర్ కాకుండా అందరూ పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్ష జరిగింది. విద్యార్థులు పరీక్షకు గంట ముందే కేంద్రానికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మర్కజీ హైస్కూల్‌లో హాల్‌లోకి వెళ్తున్న విద్యార్థులు



విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయుడు



ఎల్‌బీహెచ్‌ఎస్‌లో పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థినులు



పరీక్ష రాసేందుకు హాల్‌లోకి వెళ్తున్న విద్యార్థులు

చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్

హన్మకొండ: చదువుతోనే విద్యార్థులు మంచి భవిష్యత్ నిర్మించుకోవచ్చని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు యాదవ్ అన్నారు. ఆది వారం రాత్రి హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో విజయపాల్ కాలనీలోని భవిష్య స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని కుడా చైర్మన్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం సుందర్‌రాజు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ బాస్కర్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు మానవ విలువలు, మెళకువులు నేర్పించాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. భవిష్య స్కూల్ డైరెక్టర్ తండ్రి కొండ ఆంజనేయులు స్మారకార్థం ఏర్పాటు చేసిన అవార్డును గంగదేవిపల్లి



మాట్లాడుతున్న కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్

మాజీ సర్పంచి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కూసం రాజమౌళికి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో భవిష్య స్కూల్ చైర్మన్ తీగల శ్రీధర్, డైరెక్టర్ తీగల జ్యోత్స్న, వడుప్సా జిల్లా అధ్యక్షుడు సతీష్, ప్రైవేటు లెక్చరర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్, సామాజికవేత్త చలువేరు శంకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు తీగల దామోదర్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో అధ్యయన తరగతులు

విద్యారణ్యపురి: తెలంగాణా ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5న హనుమకొండలోని ఎర్రగట్టుగుట్ట వద్ద మిత్ర కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి ఒక రోజు పాటు అధ్యయన తరగతులను నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాల రఘుపతి, గొడిశాల సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఈ తరగుతుల్లో ఉపాధ్యాయులు విద్య - తాత్వికత అనేఅంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు సి కాశీం, నూతన జాతీయ విద్యావిధానం -ప్రత్నామ్నాయ ఆలోచనలు అనేఅంశంపై కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల అసిస్టెంట్‌ఆచార్యులు బైరి సత్యనారాయణ, ఉపాధ్యాయ ఉద్యమాలు-నిర్మాణం, పనివిధానం అనే అంశంపై టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్ ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథులుగా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాశ్‌రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కడారి భోగేశ్వర్, రావుల రమేష్, ఉపాధ్యక్షుడు నన్నబోయిన తిరుపతి పాల్గొంటారన్నారు.

6న గోవిందరాజస్వామి రథోత్సవం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అర్చకులు

వరంగల్ చౌరస్తా : వరంగల్ నగర నడిబొడ్డును గోవిందాద్రి కొండపై వెలసిన శ్రీ దేవి భూ దేవి నీలా దేవి సమేత గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 6న రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్, అశ్వాపురం వేణు మాధవ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్రశర్మ ముఖ్యఅతిథులుగా హాజరై ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. 5న సాయంత్రం 5 గంటల నుంచి ప్రభబండ్లు తిరుగుట, 6న ఉదయం 5 గంటలకు పెద్దరథ మహోత్సవం పురవీధులగుండా తిరుగుతుందన్నారు. సుమారు ఏడు కిలోమీటర్లు శోభాయమానంగా మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాల మధ్య వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, స్థానిక పెద్దలు చింతాకుల సునీల్, ఆలయ కార్యనిర్వహణాధికారి వై.రత్నాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు గోవిందాద్రి, గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, క్రాంతికుమార్, జగదీశ్వర్, కిరణ్, స్వామి, వేణుమాధవస్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమరాతి సత్యనారాయణ, ఇప్ప ఆదినారాయణ పరిశ శ్రీనివాస్ బండి సుధాకర్, యాదగిరి, దేవేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు



కరీమాబాద్ : కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు



ఖిలావరంగల్: తల్లులకు పోషకాలు అందజేస్తున్న కార్పొరేటర్ సువర్ణ

కరీమాబాద్: చిరుధాన్యాల ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని 32, 33, 42 డివిజన్ల కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, గుండు చందన అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షం ముగింపు కార్యక్రమం సోమవారం ఉర్సు అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ విశ్వజ, సూపర్‌వైజర్లు బత్తిని రమాదేవి, సుజన, మాధవి, కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ పడమర కోటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ల నేతృత్వంలో సోమవారం పోషణ్ అభియాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై చిన్నారుల తల్లులకు పోషకాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీచర్లు విజయ, వసంత, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మడికొండ: చిరుధాన్యాలు ఆహారంతో తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అంగన్‌వాడీ టీచర్ శారద అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మల్లీశ్వరీ, రాజ్యలక్ష్మి, కవిత, రాణి, వసంత, లలిత, రాజమణి, పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

వరంగల్ చౌరస్తా : ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేస్తూ కక్షసాధింపు చర్యలకు నిరసనగా సోమవారం వరంగల్ 27వ డివిజన్ దయానంద కాలనీలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర చేయడంపై ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక ప్రధాని మోదీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, ఎన్. చిన్న, కె.అనంత రావు, కొంక కాంతమ్మ, మస్తాన్, చంద్రమౌళి, నగేష్, రాజు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

ఖిలావరంగల్: వరంగల్ శివనగర్‌లో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీల కతీతంగా కమిటీ ఏర్పాటు చేశారు. నియమితులైన వారిలో గంట రవికుమార్, మేరుగు అశోక్, మంద మహేందర్, బైరి శ్యాం, వి.కృష్ణ, దామెర గిద్ద ప్రభాకర్, ఆలువాల వరప్రసాద్, గూడూరు మధుసూదనన్, శ్రీదేవి, ఆర్.రమేష్, నాంచర్ల బ్రహ్మచారి, గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు, సుంచు భాగ్యమ్మ, బండారి జ్యోతి, బైరి ప్రభాకర్, సుంచు కేశవ్, పాలేపు శ్రీనివాస్, బైరి ప్రవీణ్, దండు సమ్మయ్య ఉన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుమారస్వామి మాట్లాడుతూ శ్రీసత్యనారాయణ ఆలయం ఎంతో పురాతనమైందన్నారు. మహిమాన్వత కలిగిన ఆలయ పునర్నిర్మాణానికి భక్తిభావంతో శ్రమించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కాజీపేట రూరల్ : కాజీపేట ఫాతిమానగర్ సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ కో ఆర్డినేటర్ వై.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒక నిరుపేద విద్యార్థికి, కొంతమంది నిరుపేదలకు ఆర్థికసాయం అందజేశారు. రెడ్డి క్యాథలిక్ అసోసియేషన్ సభ్యులు, దాతలు అరుణ్‌రెడ్డి, థామస్‌రెడ్డి, మర్రెడ్డి సహకారంతో వి.చంద్రప్రసాద్‌కు 10వ తరగతి స్కూల్ డ్యూ ఫీజు రూ.15000 చెల్లించి పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నిరుపేద కుటుంబాల పోషణఅవసరాలకు రూ.20,000లు ఆర్థికసాయం అందజేసినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



కేడీసీలో శ్రమదానం చేస్తున్న వలంటీర్లు

విద్యారణ్యపురి: విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భాగస్వాములు కావటంతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజారెడ్డి అన్నారు. సోమవారం కేడీసీలోని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు ప్రత్యేక శిబిరంలో భాగంగా కళాశాలలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణలో చెత్తను తొలగించి పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.రాంబాబు, సీనియర్ వలంటీర్లు రత్నాకర్, వినయ్,అఖిల్, శ్రావణి, వివేక్, నవీన్ వలంటీర్లు పాల్గొన్నారు.

జనగామ-సికింద్రాబాద్ మధ్య లోకల్ ట్రైన్ నడపాలి

హన్మకొండ : జనగామ-సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ మధ్య లోకల్ ట్రైన్ నడపాలని ప్రజలు కోరుతున్నారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి లేఖ ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు జిల్లా కేంద్రం జనగామ అతి సమీపంగా ఉందని, జనగామతో పాటు ఆలేరు, భువనగిరి చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిత్యం హైదరాబాద్‌కు వచ్చివెళ్తుంటారని మంత్రికి వివరించారు. ప్రస్తుతమున్న రైళ్లన్నీ రద్దీతో వెళ్తున్నాయని, నిలబడి ప్రయాణించలేని పరిస్థితులున్నాయన్నారు. ఈ క్రమంలో లోకల్ ట్రైన్ నడిపితే సౌకర్య వంతంగా ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో చర్చించి సాధ్యమైనంత త్వరగా లోకల్ లేదా ఎంఎంటీఎస్ రైల్‌ను మంజూరు చేయాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కళాకారులతో డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్
- ధూంధాంగా ఆత్మీయ సమ్మేళనం

కాజీపేట అర్బన్ : పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలం భట్టుపల్లిలోని ఏజీఆర్ గార్డెన్స్‌లో సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 43, 44, 45 డివిజన్ల పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తెలంగాణ ధూంధాంతో కదం తొక్కి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లే ఆత్మీయంగా గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలి పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, దర్గా పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కాజీపేట మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఇండ్ల నాగేశ్వర్ రావు, ఈదురు అరుణ విక్టర్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

- పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ



ఖిలావరంగల్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ పూజ



హన్మకొండ: కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

ఖిలావరంగల్: నిజాం నిరాంకుశత్వానికి, దేశ్‌ముఖ్ పరిపాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడయ్యాడని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు డి.నరేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జయరాం, రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్, పోలీస్ శిక్షణ కళాశాలలో వేర్వేరుగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొమురయ్య వృత్తిరీత్యా గొర్రెల కాపరి అయినప్పటికీ కమ్యూనిస్టు భావజాలం కలిగి దొరల పెత్తనాన్ని, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణ పొందాడని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, ఆర్‌ఐలు పురుషోత్తం రెడ్డి, ఏవీఎన్‌రెడ్డి, చంద్రన్న, వెంకటేశ్వర్లు, పీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, అసిస్టెంట్ కమాండెంట్ భిక్షపతి, ఆర్‌ఐ చంద్రశేఖర్, కార్తీక్, పీఆర్‌ఓ రామచారి, సిబ్బంది పాల్గొన్నారు. కరీమాబాద్‌లోని డీ.కే.నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ మరుపల్లి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుండే రాజు, వంగరి సర్వేశం, మల్లేశం, గౌతమ్, నరసింహా, కుమారస్వామి, శివకుమార్, రవి, పాల్గొన్నారు

హన్మకొండ: హనుమకొండ వడ్డెపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్ర పటానికి ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి, అధ్యాపకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా క్టర్ సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం



మడికొండ : రథం లాగుతున్న భక్తులు



ఖిలావరంగల్ : ప్రత్యేక రథంపై ఊరేగిస్తూ..

మడికొండ: శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా సోమవారం శ్రీ మెట్టురామలింగేశ్వరస్వామి దేవాలయంపై ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక రథంలో వైభవంగా రథోత్సవంను నిర్వహించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్, ఆలయ కార్యనిర్వహణధికారి కె. శేషభారతి, అర్చకులు పరుశరాం విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, రాగిచేడు అభిలాష్‌శర్మ, దేవేందర్‌శర్మ, సాయిశర్మ, చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: రంగశాయిపేటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ స్థలదాతలు వద్దిరాజు రంగారావు, శ్యాం సుందర్‌రావు, లక్ష్మీకాంత్‌రావు ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర నిర్వహించారు.

రూట్‌పాస్ ఉంటేనే ఉచిత ప్రయాణం

హన్మకొండ: ఏదేని రూట్‌కు చెందిన ఆర్టీసీ విద్యార్థి బస్‌పాస్ ఉంటేనే పరీక్ష కేంద్రం ఎక్కడ ఉన్నా పదో తరగతి విద్యార్థులు ఉచితంగా ప్రయాణించవచ్చని టీఎస్ ఆర్టీసీ వరంగల్-1 డిపో మేనేజర్ పి.శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు. రూట్‌పాస్ లేని వారికి ఉచిత ప్రయాణం వర్తించదన్నారు. ఆర్టీసీ జారీ చేసిన ఉచిత రాయితీ బస్‌పాస్ కలిగి ఉన్న విద్యార్థుల హాల్‌టికెట్ చూపించి పరీక్ష కేంద్రానికి ప్రయాణించడానికి అనుమతిస్తున్నట్లు వివరించారు.